జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, ఏప్రిల్ 13, 2024 పేజీలు : 05

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఏప్రిల్ 12, (ప్రజాజ్యోతి): బంజారాహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి కేటాయించిన క్వార్టర్స్ లోనికి గృహప్రవేశ అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# రేపు దీక్ష చేస్తున్నాం

## విభజన హామీలు విస్మరించిన బీజేపీకి వ్యతిరేకంగా

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి): బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, విభజన హామీలు విస్మరించిన బీజేపీకి వ్యతిరేకంగా ఈ నెల 14 న కరీంనగర్ లో దీక్ష చేస్తున్నాం అని, వచ్చే ఎన్నికలు బీజేపీ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని, బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ విభజన చట్టంలోని అంశాలను హేళన చేసిన బీజేపీ ఏ నైతిక హక్కు తో ఓట్లు అడుతారని, తెలంగాణలో ఏడు మండలాలతో పాటు సీలేరు పవర్ ప్రాజెక్ట్ ను ఆంధ్ర లో కలిపిన ఘనత మీదని, ఐదు గ్యారెంటీ గురించి విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు పదేళ్లలో మోడీ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలన్ని అమ్ముకున్నారు తప్ప చేసిందేమీ లేదని, రాముడు ఫోటోలు, అక్షింతలు పంపడం కాదు కాదు ప్రతి ఇంటికి ఏం ఇచ్చారన్నారు. పదేళ్లలో ప్రగతి సాధించామని చెబుతున్న బీజేపీ చేతనైతే రాముడితో కాకుండా మోడీ మిగతా 2లో..

- బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది
- వచ్చే ఎన్నికలు బీజేపీ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు
- బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




# మాయా జలం

- జిల్లాలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్‌లు
- అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు
- వాటర్ ప్లాంట్ల నిర్వాహణలో పరిశుభ్రత కరువు
- జిల్లాలో రోజుకు రూ.లక్షల్లో మంచి నీటి దందా
- ప్రజారోగ్యంతో చెలగాటం... పట్టించుకోని అధికారులు

జగిత్యాల ప్రతినిధి / మెట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటు ఇష్టారాజ్యంగా జరుగుతోంది. వేసవి రాగానే ఇదో పెద్ద వ్యాపారంగా మారిపోతోంది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడు తున్నారు. జగిత్యాల జిల్లాలో దాదాపుగా 850కి పైగా మినరల్ వాటర్ ప్లాంట్లు ఉండగా.. అందులో కేవలం పదుల సంఖ్యలో ప్లాంట్లకు మాత్రమే ఐఎస్ఐ అనుమతి ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన వాటికి ఎలాంటి అనుమతులు లేవు. అపరిశుభ్ర వాతావరంలో, ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నిత్యం లక్షలాది రూపాయల నీళ్ల వ్యాపారం జరుగుతున్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి మిగతా 2లో..



# మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

### కరీంనగర్ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: దేశాన్ని మతోన్మాద శక్తుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరీంనగర్ ఎమ్మెల్సీ నిజాంబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్లలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు ఆత్మ శాంతికై నివాళులర్పించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశ భవిష్యత్తు కాంగ్రెస్ చేతిలోనే ఉందని, భారతదేశం విచ్చిన్నం కాకుండా కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతులకు మద్దతు ధర విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వమే న్యాయం చేయగలదన్నారు. అన్ని రంగాలలో దేశం అబివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ రావడం అవసరమన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు నిబద్ధతలేని రాజకీయం చేస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంచంద్, పూదరి నర్సాగౌడ్, కల్వకుంట్ల సూజిత్ రావు, పార్టీ కోరుట్ల పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, పట్టణ మహిళా మిగతా 2లో..




# రేపు దీక్ష చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...
బొమ్మతో ఓట్లు అడగాలన్నారు. రాముడు అందరివాడు, బీజేపీ నేతలది కాదని, రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం దుర్మార్గం అన్నారు. పదేళ్లు రాగద్వేషాలతో విచ్ఛిన్నం చేసే కుట్రలతో మోడీ పాలన కొనసాగిందని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గెలిచిన పార్లమెంట్ నియోజక వర్గాల్లో చేసిందేంటో చెప్పాలన్నారు. ప్రకృతి వైపరీత్యం జరిగింది రైతులు నష్టపోయారని, కెసిఆర్ పదేళ్లలో ఎప్పుడైనా రైతులకు 25 వేల నష్టపరిహారం ఇచ్చారా అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎంతమంది రైతులు చనిపోయారో లెక్కలు తీయండని, రైతుల కళ్ళల్లో నెత్తురు చూసి, రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తతంగం అంతా ప్రజలు గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని, ఓర్వలేని కొందరు కాంగ్రెస్ పార్టీపై కుట్ర చేస్తున్నారు. ఈ నెల 14 న కరీం నగర్ పార్టీ కార్యాలయంలో దీక్ష చేపట్టబోతున్నం అన్నారు. విభజన హామీలు విస్మరించిన బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా దీక్ష చేపడతున్నామని, కేటీఆర్, హరీష్ రావు ఇంకా అధికారంలో అన్నట్టు భ్రమలో ఉన్నారని, నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసురు తీసింది మోడీ ప్రభుత్వం ముందు ముక్కుకు నెలకు రాసి బండి సంజయ్ రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. గుర్తింపు కోసం బీజేపీ నేతలు ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు.

# మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

మొదటిపేజీ తరువాయి...
అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు నాయకులు తోట గంగాధర్, ఎంబెరి నాగభూషణం, గడ్డం వెంకటేష్ గౌడ్, పుప్పాల ప్రభాకర్, నయీమ్, ఎలిశెట్టి భూంరెడ్డి, సంగ లింగం, చేపూరి కృష్ణారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, చెదలు సత్యనారాయణ, నేమూరి భూమయ్య, వీరబత్తిని దశరథం, లింబద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు**
**అక్రమంగా మద్యం అమ్మినా, తరలించిన కేసులు తప్పవు**
**ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్**



జమ్మికుంట, ఏప్రిల్12( ప్రజా జ్యోతి): ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినా తరలించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు... ఈ సందర్భంగా ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి సమయంలో మల్యాల గ్రామ శివారులో ఇల్లందకుంట పోలీసు సిబ్బంది తో పాటు హుజూరాబాద్ సబ్ డివిజన్ టీం కలిసి నిర్వహించిన వాహన తనిఖీ లో మర్రిపెల్లిగూడెంకు చెందిన కుసుంబ రమేష్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతి లేకుండా 9700/- రూపాయల విలువైన దాదాపు 23 లీటర్ల మద్యం అక్రమంగా తరలిస్తుండగా అతడిని పట్టుకొని కేసు నమోదు చేసామనితెలిపారు.... అలాగే నడికూడ మండలంలోని వెంకటేశ్వేలపల్లి గ్రామానికి చెందిన చిప్ప మనోజ్ కుమార్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతి లేకుండా 5020 రూపాయల విలువైన దాదాపు 11 లీటర్ల మద్యం అక్రమంగా తరలిస్తుండగా అతనిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. భవిష్యత్తులో ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్మిన రవాణా చేసిన వారు సమాచారం అందించాలని ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు...ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన రవాణా చేసిన సమాచారం తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# మాయా జలం

మొదటిపేజీ తరువాయి...
చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు ఇవే..**
వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్వో) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట ఫుడ్ సెక్యూరిటీ, విద్యుత్ శాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐఎస్ఐ, గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా వివిధ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నింపే ముందు డబ్బాలను శుభ్రం చేయాలి. శుద్ధిచేసేటప్పుడు ఫ్రీజర్ ఫిల్టరింగ్తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని పరీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా శుద్ధిచేసే మెంబ్రియాలను వాడాలి. నీటిలో ఫ్లోరెట్ శాతం 1.0 మిల్లీ గ్రాములలోపు ఉండేలా చూసుకోవాలి. ఇలాంటి ఎన్ని నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పాటించకుండానే కొందరు వ్యాపారులు ధనార్జనయే ధ్యేయంగా ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**జిల్లాలో అనుమతులు లేకుండానే వాటర్ ప్లాంట్ల ఏర్పాటు**
జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 850 వరకు మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఉండగా.. ఒక్క జగిత్యాల నియోజకవర్గంలోనే సుమారు 200 పైచిలుకు వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఇందులో కేవలం కొన్నింటికి మాత్రమే ఐఎస్ఐ, ఇతర నిబంధనలను పాటించి నిర్వహిస్తుండగా మిగిలిన వాటికి మాత్రం ఎలాంటి అనుమతులు లేవు. కేవలం వ్యాపార దృక్పథంతోనే తక్కువ ఖర్చుతో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండానే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. క్యాన్లలో వాటర్‌ను సరఫరా చేయడమే కాకుండా ప్యాకెట్ల లోనే నింపి అమ్ముతున్నారు. ప్యాకెట్లలో నింపే నీరు ఐదారు గంటలకు మించి వాడితే ప్రమాదమని తెలిసినా రెండు మూడు రోజుల పాటు నిల్వ ఉంచి అమ్మకాలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, తాలూకా, ముఖ్య గ్రామ పంచాయతీలలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు వివిధ శాఖల అనుమతి తప్పనిసరి అయినా అవేమి పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

**వేసవికాలంలోనే రూ.కోట్లలో నీటి వ్యాపారం**
జగిత్యాల జిల్లాలో వేసవికాలంలో కేవలం నీళ్ల ద్వారానే రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది. నిత్యం లక్షలాది లీటర్ల నీటిని ప్రజలు వినియోగిస్తున్నారు. మిషన్ భగీరథ నీరు వస్తున్నా అది సరిపోక ప్రజలు మినరల్ వాటర్ వైపు మొగ్గుచూపుతుండడంతో జిల్లాలో మినరల్ వాటర్ వ్యాపారం మూడు ప్యాకెట్‌లు, ఆరు క్యాన్‌లలా జోరుగా సాగుతోంది. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు మినరల్ వాటర్ ను ఎక్కువగా వినియోగిస్తూ ఉండడంతో



నీటి వాడకం రోజురోజుకు పెరిగిపోతుంది.

**పట్టించుకోని సంబంధిత అధికారులు**
జగిత్యాల జిల్లాలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామ, మండల, తాలూకా స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిళాలు అందుకొంటున్నా అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే జిల్లా కేంద్రంలోని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగా మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం పట్టించుకోకుండా ఉంటున్నారంటే మామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లా స్థాయి అధికారుల అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లీ స్థాయిలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని వాటర్ ప్లాంట్‌లపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి**



జిల్లాలో గత కొంతకాలంగా ఫిల్టర్ వాటర్ పేరిట అక్రమ వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించకుండా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ విక్రయాలు జరుపుతున్నారు. దీంతో భారీ స్థాయిలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అంతేకాకుండా కొంతమంది అక్రమ వ్యాపారులు మంచినీటి సరఫరాలో పరిశుభ్రత పాటించకపోవడంతో అలాంటి నీటిని తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ వ్యాపారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలి.

**దోమకొండ రమేష్ పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, జగిత్యాల**

# ఎండిన వరి పొలాలు రైతుల కళ్ళల్లో కన్నీళ్లు

మొదటిపేజీ తరువాయి...
కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 12 పెద్దపల్లి జిల్లాలో గల మండలాల్లో నీళ్లు లేక బోర్లుఎత్తిపోయాయి హుస్సేన్ మియా వాగు మానేరు నది పరివాహ ప్రాంతాల్లో వాటిని ఆధారం చేసుకొని బోర్లు వేసి భూగర్భ జలాలు అడుగంటి పోగా ఎస్సారెస్పీ కాలువ నీళ్లు ఆధారం చేసుకు నివ్యవసాయం చేసిన రైతులు కాలువ నీళ్లు రాక పంట పొట్ట దశలో ఉల్లాడి పోవడానికి చూసి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు ఎస్సారెస్పీ కాలువ నీళ్లు వస్తాయని కొందరు నాయకులు చెప్పడంతో వారి మాటలు నమ్మివరి పంట సాగు చేశారు ఒక ఎకరం వరి సాగు చేయనీకి దున్నుడు నార్లు పోసి నాట్లు వేసి
మందులకు సుమారు25 వేల నుండి 30 వేల వరకు పెట్టుబడులు పెట్టారు కాలువ నీళ్లు పొట్ట దశలో రాక ఎస్సారెస్పీ కాలువను ఆధారం చేసుకొని వ్యవసాయం చేసిన రైతులు ఉల్లారిపోయిన పంట పొలాలను చూసి బోర్న విలపిస్తున్నారు హుస్సేన్ మియా వాగు మానేరు



వాగులో భూగర్భ జలాలు అడుగంటకపోయి బోర్లు ఎత్తిపోయి వ్యవసాయ బావుల్లో నీరు బిగిపోయిచేసేది ఏమీ లేక రైతులు పెట్టుబడులు పెట్టిపశువులను మేపుకున్నారు రైతులుఅన్నమో రామచంద్రా అని పంటలు ఎండిపోయి అల్లాడుతుంటే మా వైపు కన్నెత్తి చూసిన నాధుడే లేడని రైతులు వాపోతున్నారు ఎస్సారెస్పీ కాలువ నీళ్లు వస్తాయా అని చెప్పకున్న కనీసం మా పెట్టుబడులన్న మిగిలేటి అనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఎండిన పంటలను సర్వే జరిపించిఎకరాకో కంటికి 30000 నష్ట పరిహారం అందించాలనిరైతులు కోరుతున్నారు.

# వార్డు మహిళా కాంగ్రెస్ కమిటీ నియమకం



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప. వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం 25 వ వార్డు కాంగ్రెస్ మహిళా కమిటీని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి,మాజీ కౌన్సిలర్ అడేపు చంద్రకళ, బ్లాక్ అధ్యక్షురాలు పద్మ, టౌన్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, కోడం సుధా వార్డు కాంగ్రెస్ నాయకులు వంగరి దత్తు మేర్గుమహేష్ పాల్గొనడం జరిగింది వార్డ్ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా మామిడాల భావన, ఉపాధ్యక్షురాలు బైరి గోదావరి, కార్యదర్శి మేర్గు నందిని, కోశాధికారి సబ్బని లత, ప్రచార కార్యదర్శి మార్గం లహరి, సహాయ కార్యదర్శి ఎలగం సుజాత, కార్యవర్గ సభ్యులుగా భారత్ సుశీల, గుండ్లపల్లి లక్ష్మి, బండారి విజయ, సబ్బని అనిత, బైరి రమ్య, వడ్డెపల్లి రజిత, వొడ్నాల లత, బత్తుల లాస్య, బోమ్మెన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులపై అధికారుల మెరుపు దాడులు

**రేషన్ బియ్యం నిల్వలో వ్యత్యాసాలు**
**రేషన్ డీలర్స్ పై కేసులు నమోదు**
**రేషన్ బియ్యం అక్రమంగా అమ్మితే కేసులు తప్పవు**
**డిటిసిఎస్ టీ వసంతరావు**

జమ్మికుంట, ఏప్రిల్12(ప్రజా జ్యోతి): రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అమ్మకుండా అక్రమంగా ఎక్కువ ధర కి అమ్ముకునే రేషన్ డీలర్స్ పై చట్టరీత్య చర్యలు తప్పవని హుజురాబాద్ డిటిసిఎస్ టీ వసంతరావు అన్నారు..జమ్మికుంట పట్టణంలోని పలు రేషన్ షాపులపై దాడులు జరపగా షాప్ నెంబర్ 2033203 రేవెల్లి సుప్రియ షాపులో 10క్వింటాల 20 కిలోలు రేషన్ బియ్యం అదనంగా ఉన్నట్లుగా గుర్తించినట్లు, షాప్ నెంబర్ 2033204 అయితే దయాకర్ షాపులో 7 క్వింటాల57 కిలోలు తక్కువ ఉన్నందున వారిపై శిక్ష కేసు నమోదు చేసి అట్టి షాపులను ఇతర డీలర్లకు ఇన్చార్జిగా అప్పగించినట్లు అధికారులు తెలిపారు.. అనంతరం హుజురాబాద్ పట్టణంలో పలు దుకాణాలపై దాడి నిర్వహించగా షాప్ నెంబర్ 2049109 ఎం అంజన్ కుమార్ దుకాణంలో 5 క్వింటాల50 కిలోలు బియ్యం వ్యత్యాసం ఉన్నందున వారిపై శిక్ష కేసు నమోదు చేసి ఎం మహేందర్ డీలర్ కి ఇన్చార్జిగా అప్పగించినట్లు తెలిపారు.. ఈ దాడిలో టీ వసంతరావు డిటిసిఎస్ హుజురాబాద్,సురేందర్ డిటిసిఎస్ కరీంనగర్,వేణుగోపాల్ డి టి సి ఎస్ తిమ్మాపూర్, ఉష డిటిసిఎస్ గంగాధర,పి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ తిమ్మాపూర్, కమలేశ్వర్ ఇన్స్పెక్టర్ కరీంనగర్, వినోద్ ఇన్స్పెక్టర్ హుజురాబాద్ పాల్గొన్నారు..



## నేడు మంథనిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



మంథని, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) నేడు ఉదయం 10 గంటలకు మంథని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని రోడ్డులోని శివకిరణ్ గార్డెన్స్ లో నిర్వహిస్తామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంథని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం వాయిదా




మంథని, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) శనివారం నిర్వహించ తలపెట్టిన భారత రాష్ట్ర సమితి మంథని నియోజకవర్గస్థాయి సమావేశం వాయిదా పడిందని మంథని మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటరీ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమయత్వం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరు కావలసి ఉంది. అనివార్య కారణాలవల్ల సమావేశం వాయిదా పడిందని పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు గమనించాలని ఆయన కోరారు. సమావేశం తిరిగి ఈనెల 16న నిర్వహించ తలపెట్టినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## మంథనిని శ్రీపాద జిల్లాగా ఏర్పాటు చేయాలి?

### "ఎక్స్" పోస్టులో మంత్రిని కోరిన విద్యార్థి నాయకుడు దిగంబర్




మంథని, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) మంథనిని శ్రీపాద జిల్లాగా ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని మంథని విద్యార్థి నాయకుడు బెజ్జంకి దిగంబర్ తెలంగాణ ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరారు. మంథనిని శ్రీపాద జిల్లాగా చేసినట్లయితే ఒక గొప్ప నాయకుని పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు ను "X "మాధ్యమం ద్వారా పోస్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## జన్మదినం సందర్భంగా వికలాంగులకు అన్నదానం

సుల్తానాబాద్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్తలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా శుక్రవారం మానసిక వికలాంగుల పునరవస కేంద్రంలో అల్లం సత్యానారాయణ అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉంటుందని అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని పునరవస కేంద్రంలో నా జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ సంకల్పన ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్ దేశెట్టి రమేష్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా

### ఎల్లవేళల స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





సుల్తానాబాద్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి) అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తాను టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక అభ్యర్థిని ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై వారి బాగోగులు చూసుకుని ఆప్తుడుగా నిలిచి సేవలందిస్తానని అన్నారు ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి అపర కుబేరులని తాను కార్మిక కుటుంబానికి చెందిన వాడనని ప్రజలు తమతో ఉండే నాయకుడిని ఆదరించి అభివానించాలని వేడుకొన్నారు వచ్చిపోయే వారితో సమస్యలు పరిష్కారం కావని స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా తాను ముందు ఉంటానని అన్నారు అనంతరం వాకర్లను కలిసి పేరుపేరునా పలకరిస్తూ ఓట్లను ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గారు గతంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆలోచన చేయాలని గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం పూర్తిగా విస్మర్సించారని తిరిగి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బారస అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ తో పాటు పట్టణంలోని పాలు కాలనీలలో ప్రచారం నిర్వహించి రానున్న పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని దాసరి ఉష బాలాజీ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మోహన్ రావు ,మహిళా ,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,ములుగూరి అంజయ్యగౌడ్,దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఫక్కీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి ,గౌరవ కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్,అమ్ముల భూమయ్య, ఎండి సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు మోరపల్లి మోహన్ రెడ్డి,శ్రావణ్, తిరుపతి, వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతి లతోపాటు పెద్ద సంఖ్యలో బారాస పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# గెలిచిన సంఘాలకు గుర్తింపు సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలి

### సి ఐ టి యూ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి



గోదావరిఖని, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) సింగరేణి గుర్తింపు ఎన్నికలలో గెలిచిన కార్మిక సంఘాలకు రెండు సంవత్సరాల కాల పరిమితితో రాష్ట్ర అధ్యక్షులు సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలని సి ఐ టి యు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం ఆర్జీవన్ జి డి కె 2ఇంక్లైన్ లో నూతన పిట్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘాల ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికి గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పక్క దారి పట్టించడానికే యాజమాన్యం ప్రయత్నిస్తుందన్నారు. సర్టిఫికెట్ ఇవ్వక పోయినప్పటికీ గుర్తింపు ప్రాతినిధ్య,సంఘాలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నాయని, ఎర్రజెండానే కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గమని నమ్మిన కార్మికులకు ఏ ఐ టి యు సి గుర్తింపు సంఘంగా గెలిచి గుర్తింపు పత్రం తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని అనేక రకాలుగా విమర్శలు చేసినప్పటికి అదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. ప్రశ్నించకపోవడం నాలుగు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని కోరడం, ఎర్రజెండా పేరు చెప్పుకొని కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడని ప్రశ్నించారు, ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించి ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏప్రిల్ నెల మొత్తం సామాజిక ఉద్యమకారులు బిటీ రణదీవి , జ్యోతిబా పూలే, అంబేద్కర్ , జయంతులు జరుగుతున్న సందర్భంగా సామాజిక ఉద్య మాలు కొనసాగిస్తున్న కెవిపిఎస్ లాంటి సంఘాలకు ఆర్థికంగా సహకరించాలని కోరారు.అనంతరం విరాళాలు సేకరించారు.అంతకుముందు నూతన పిట్ సభ్యులందరినీ గని మేనేజర్ కు తుమ్మల రాజరెడ్డి పరిచయం చేశారు.యూనియన్ అర్జి1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అర్జి1 కార్యదర్శి మండే శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, కారం సత్తయ్య, పి.శ్రీనివాసరావు,వంగల రాములు, ఏ.శంకరన్న, పి.సమ్మయ్య, కే. కుమార్, భీమా నాయక్, జనార్ధన్,టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రలలో నిల్వ ఉన్న వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని (రామగిరి) ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచెర్ల గ్రామం లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శుక్రవారం సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడ్లు కొనుగోలు కు సిద్ధంగా ఉన్నా, అధికారులు చలనం లేకుండా ఉంటున్నారని ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గం లోనే ఇటువంటి పరిస్థితి ఉండటం, ప్రభుత్వ చేతకాని తననికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. గన్ని సంచులు, సుత్తిల్ తాడు లేవని అధికారులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. డబ్బులు కేంద్రం ఇస్తున్నా జిల్లా వ్యాప్తంగా కొనుగోలు పక్రియ పూర్తి స్థాయిలో జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అనేకమైన హామీలు ఇచ్చిందని, రైతులకు పండించిన పంటకు బోనసు ఇస్తాం అని రైతు బీమా కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు రైతులని ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు.అప్పులపాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున బిజెపి పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.రూ.500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి ఇవ్వక పోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయాలని, మిల్లర్లకు దళారులకు మేలు చేయకుండా, రైతులకు న్యాయం చేయాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈకార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, దొంతుల సురేష్, రేండ్ల కుమార్ స్వామి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## రంగాసాగర్ ప్రభుత్వ ప్రయిమరీ పాఠశాల గొర్రెల మందకు స్థావరం



బీరుపూర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): బీరుపూర్ మండలం రంగా సాగర్ ప్రభుత్వ పాఠశాల మేకలు గొర్రెల మందకు స్థావరమైంది. గత రెండు సంవత్సరాల నుండి బడి పిల్లలు లేకపోవడంతో పాఠశాలకు తాళాలు వేసి మూసివేశారు. అప్పటి నుండి కొందరు వ్యక్తులు ఆసరాగా చేసుకుని మేకల మందకు ఉపయోగించుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నిసార్లు గ్రామానికి చెందిన ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పెడచెవిన పెడుతున్నారని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల చదువుల నిలయం పరువును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## పాస్ పోర్ట్ పోయింది

**దొరికిన వారికి పారితోషికం ఇవ్వబడును**

జగిత్యాల, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణానికి చెందిన ఖాజా షంషోద్దీన్ అనే వ్యక్తి పాస్ పోర్ట్ పోయింది. పాత బస్ స్టాండ్ నుంచి కొత్త బస్ స్టాండ్ కు ద్విచక్ర వాహనంపై వెళ్లుతుండగా పాయింట్ పాక్కెట్ నుండి మార్గ మధ్యలో పడిపోయింది. ఎవరికైనా దొరికితే మొబైల్ నెంబర్ 9908444590 కు సమాచారం ఇవ్వగలరు. దొరికిన వారు తెచ్చి ఇచ్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి: కోరుట్ల లైన్స్ క్లబ్ మరియు కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ గార్ల సహకారంతో రేకుర్తి వైద్యులచే ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 120 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 80 మందికి కంటి ఆపరేషన్ అవసరం కాగా వారిని గుర్తించి బస్సులో వారిని రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ – రమ్య మరియూ లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ – రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గంగ్రెడ్డి దిలీప్ రావ్, క్లబ్ నాయకులు ఎలిమిల్ల ఉషా కిరణ్, గుంటుక సురేష్ బాబు, ఎలిశెట్టి భూమరెడ్డి,పడాల నారాయణ గౌడ్, గుంటుక మహేష్, ఎలిమిల్ల రామ్ నారాయణ, కొత్త విద్యా సాగర్ కంటి వైద్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) నేటి ఉదయం 06:00 గం"ల నుండి 10:00 గం"ల వరకు మంథని, గుంజపడుగు నాగారం విద్యుత్ ఉప కేంద్రములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని మంథని విద్యుత్ ఏఈ, సిహెచ్ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ ఉప కేంద్రము పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బ్రిటిష్ కంటే ప్రమాదం మార్వాడి వ్యాపారాలు

**నాసిరకం వస్తువులతో వ్యాపారం**
**దేశాన్ని శాసించే స్థాయికి మార్వాడీలు**
**సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రాము**

జమ్మికుంట,ఏప్రిల్12 (ప్రజా జ్యోతి ): బ్రిటిష్ పాలనలో చిన్నచిన్న వ్యాపారలతో మొదలై ఎగుమతులు దిగుమతులతో దేశ సంపదను దోసుకుపోయారని అలాగే ఇప్పుడు తెలంగాణ లో రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీస్ వారి తెలివితేటలు ఉపయోగించి చాయ్, సమోసా, జిలేబి తో, చిన్న చిన్న వ్యాపారలతో మొదలై నేడు దేశాన్ని శాసించే స్థాయికి ఎదుగుతున్నారు వారి పై సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రాము మండిపడ్డారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు రాము విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్థానిక వర్తక, వాణిజ్య, వ్యాపారులపై,నిరుద్యోగులపై వేటు పడుతుందన్నారు.. ఏ పట్టణానికి పోయిన ఏ పల్లెటూరుకు పోయిన మార్వాడి వ్యాపారంలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి అని అన్నారు.... ప్రతి వ్యాపారంలో మార్వాడి ముందుంటున్నారు. వినాయక, విగ్రహాలతో మొదలు పెడితే హనుమాన్, దుర్గామాత,విగ్రహాల ఊరేగింపులతో అన్నింటిలో ముందున్నాయని అన్నారు..చాయ్ కొట్టు నుండి మొదలుకొని బడా షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి సెకండ్ క్వాలిటీతో కిరణం షాపులు,బట్టల షాపులు, ప్లైవుడ్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, సూపర్ మార్కెట్లు, మొబైల్ షాప్, బంగారం షాపులు, బోర్ల షాపులు, ఐరన్& హార్డ్వేర్, పెయింటింగ్& సానిటరీ స్టోర్స్, బ్యాంగిల్ సెంటర్స్, కవర్ స్టోర్స్ అంటూ వారు పెట్టని షాప్స్ లేకుండా వ్యాపారం చేస్తూ రాష్ట్ర ప్రజలను సెకండ్ క్వాలిటీ వస్తువులతో వ్యాపారం చేస్తూ నెంబర్ వన్ క్వాలిటీ వస్తువుల



ధరలు తీసుకుంటూ ఎన్నో లాభాలు ఘటిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు...ఈ యొక్క మార్వాడీ వ్యాపారులు అందరూ సిండికేట్ గా మారి సెకండ్ క్వాలిటీ వస్తువులతో అధిక ధరలు పెట్టి స్థానిక అమాయక ప్రజలను,చిన్న చిన్న వ్యాపారుల రక్తం త్రాగుతున్నారు అని అన్నారు. వీరి వల్ల స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకి ఉపాధి దొరకకా బ్రతకడానికి కష్టంగా ఉంది అని అన్నారు. వెంటనే వీరి షాప్ లపై ఉన్నంత అధికారులు తనిఖీలు చేసి స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులను, కలుపుకొని ఆందోళన, పోరాటాలు, నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**రామగుండం పోలీస్ కమిషనర్**
**ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

పెద్దపల్లి ప్రతినిధి ప్రజా జ్యోతి, ఏప్రిల్ 12: యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని



తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన

**మంథని మున్సిపల్ చైర్మన్**
**పెండ్రి రమా సురేష్ రెడ్డి**

మంథని, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) మంథని మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోని హనుమాన్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి శుక్రవారం ఉదయం సందర్శించారు. కాలనిలోని పలు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లకు సంబంధించిన సమస్యలనూ స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.తాగునీటికి సంబంధించినటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అలాగే పారిశుద్ధ్యం కి సంబంధించి కూడా పూర్తిస్థాయిలో తమ సిబ్బందిని ఉపయోగించుకొని కాలనీలను శుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తున్నమని రానున్న రోజుల్లో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా మంత్రి శ్రీధర్ బాబు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో సామాన్య ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ పాలకవర్గం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కా



రానికి కృషి చేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాలనీ వాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైశ్య సంఘం నూతన పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం

**ఆర్యవైశ్య సభ్యులందరూ హాజరు కావాలి**
**ఆర్యవైశ్య జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు**
**కే.ఆర్.వి నరసయ్య.**

జమ్మికుంట, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): ఆర్యవైశ్య సంఘం జమ్మికుంట పట్టణ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 14 ఆదివారం పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య జమ్మికుంట పట్టణ శాఖ నూతన అధ్యక్షుడు కె ఆర్ వి నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం ఆర్యవైశ్య మహాసభ జమ్మికుంట పట్టణ శాఖ నూతన అధ్యక్షుడిగా తనను గెలిపించిన ఆర్యవైశ్య కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. తన మీద నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని భవిష్యత్తులో ఆర్యవైశ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు..ఈ నెల 14 న అనగా ఆదివారం రోజున ఉదయం 10:30 నిమిషాలకు ఆర్యవైశ్య మహాసభ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ



ముఖ్య అతిథి గా హాజరవుతున్నారని తెలిపారు.. జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ పట్టణ ప్రధాన కార్యదర్శిగా బాదం సురేష్ బాబు, కోశాధికారిగా భూపతి సంపత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేస్తారని, మహిళా విభాగం అధ్యక్షురాలు గా ముక్క మాధవి, ప్రధాన కార్యదర్శిగా పుల్లూరు పావని, కోశాధికారిగా అయితు శ్రీదేవి ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వైశ్య కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు

మల్యాల, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం రామన్నపేట గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు పరిశీలించారు.నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల కొనుగోలు కేంద్రాల వద్ద నీటి సౌకర్యం మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి శ్రీనివాస్,సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి మరియు సంబంధిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయ ఆవరణలో పారిశుద్ధ్య పనులను చేపట్టిన మున్సిపల్ సిబ్బంది



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని కోదండరామ ఆలయ ఆవరణలో శుక్రవారం పారిశుధ్య పనులను మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో శ్రీరామనవమి పండుగనుపురస్కరించుకొని కోదండ రామాలయంలో ఆయా పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 17 న జరిగే శ్రీరామ నవమి పండగ సందర్భంగా ముందస్తుగా శ్రీ కోదండ రామాలయం లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. పండుగ రోజు ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని భక్తులకు ఇబ్బంది ఎలాంటి లేకుండా చూడాలని సిబ్బంది సూచించారు. మిగతా ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ తోపాటుసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట భగవద్గీత జ్ఞాన మందిర్ లో నేడు గీతోపదేశం



హాజరుకానున్న పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానంద స్వామి.

జమ్మికుంట, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): ఆధ్యాత్మికత కు నిలయమైన జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిర్ లో ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా ఏర్పేడు వ్యాసాశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పూర్ణానంద స్వామి చే భగవద్గీత ప్రవచనం కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు...నేడు రేపు గీతోపదేశం (భగవద్గీత ప్రవచనం) కార్యక్రమం భగవద్గీత జ్ఞాన మందిరం లో ఉందని దీనికి పట్టణంలోని భక్తులు,జమ్మికుంట మండల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.. శనివారం, ఆదివారం రోజున సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు ఉంటుందని అలాగే ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి 9:30 వరకు స్వామివారి ప్రవచనాలు ఉంటాయని వారు తెలిపారు.

# ప్రతి వ్యక్తి శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**శ్రీ పరిపూర్ణానందగిరి ఉపదేశం**
**విజయంగా మహామంత్ర జపకోటి యజ్ఞం**
**నిర్వాహకుడు తనకు**
**ఓంకారం కి ఘనంగా సన్మానం**




శంకరపట్నం, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి) మండల కేంద్రం కేశవపట్నం లోని శ్రీ బ్రహ్మ విద్యా ఆశ్రమంలో రెండవ రోజు ఆధ్యాత్మిక చింతనతో వేల సంఖ్యలో శ్రీరామ తారక నామ మహామంత్ర జపకోటి యజ్ఞము దిగ్విజయంగా జరిగింది. ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామీజీ భక్తులకు ఉపదేశం చేస్తూ ప్రతీ వ్యక్తి శ్రీరాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. శ్రీరాముడు తన జీవితమంతా ధర్మాన్ని పాటించి, ఆదర్శప్రాయంగా నిలిచాడన్నారు. రెండు రోజుల మహా మంత్ర జప కోటి యజ్ఞంలో భాగంగా కేశవపట్నం బ్రహ్మ విద్యాశ్రమంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, శ్రీగీతాపారాయణం, భజనలు నిర్వహించారు. స్వామీజీ ఆధ్వర్యంలో యాజ్ఞికులు పూర్ణాహుతి నిర్వహించారు. భక్తి మనిషికి ధర్మబద్ధంగా ఎలా జీవించాలో నేర్పిస్తుందన్నారు. అవరోధాలు ఎన్ని ఎదురైనా మనిషిగా ధర్మతగా జీవితాన్ని గడపాలన్నారు. సంపాదనలో కొంత మేర ధాన, ధర్మాలకు వినియోగించాలన్నారు. మహిళా వాలంటీర్లకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. పలువురు భక్తులు కార్యక్రమ నిర్వాహకులు, యజ్ఞకర్త తనకు ఓంకారంను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వ్యాసాశ్రమం మేనేజర్ అసంగానంద గిరి స్వామీజీ, బ్రహ్మానందగిరి స్వామీజీ, చిన్మయానంద స్వామీజీ, అద్వైతానందగిరి మాతాజీ, అర్చకులు వెంకటాచార్యులు, నాగరాజాచార్యులు, తత్వవేత్తలు బుర్ర ఆగయ్య, కర్మకొండ రాజయ్య, హనుమాన్ ఆలయ అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, తనుకు తిరుపతయ్య, తనుకు సత్యనారాయణ, తనుకు కుమారస్వామి, పాలడుగుల బాబన్న, గుర్రం రామస్వామి, వంగ సత్యనారాయణ, పాలడుగుల సోమేశ్వర్, జనువాల రాజమల్లు, మోతుక్కూరి సమ్మయ్య, బండారి తిరుపతి, అల్లెంకి తిరుపతయ్య, మనోహర్, జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రవచన కారులు, ఆధ్యాత్మిక వేత్తలు, మహిళా వాలంటీర్లు, భక్తులు, తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి: కోరుట్ల మున్సిపాలిటీ లోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఆమె నివాసంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కౌన్సిలర్ బలిజ పద్మ రాజా రెడ్డిలతోపాటు బి ఆర్ ఎస్ యూత్ పట్టణ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ ,ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య, బిఆర్ఎస్ నాయకులు గురు మంతుల సత్తయ్య, ఉయ్యాల శోభన్, కంబ ఆనంద్, బుల్లె పురుషోత్తం ,మైస రాజేష్ లు పార్టీలో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందారని అన్నారు. రాబోయే కాలంలో వార్డులో అభివృద్ధి ,సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. జువ్వాడి నర్సింగారావు సూచనల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం తాను కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో పార్టీలో చేర్చుకున్న నర్సింగారావు, కృష్ణారావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కౌన్సిలర్లు లు మోర్తాడు లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమిరెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, టీవీ శేఖర్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, కొంతం నవీన్, లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ ప్రోగ్రాబి, దామ కొండయ్య, చిట్యాల సందీప్, వార్డులోని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయసుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : ఉద్యోగుల వయసు 61 సంవత్సరాలు లేదా 33 సంవత్సరాల సర్వీసు పూర్తైతే రిటైర్మెంట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా కొన్ని పత్రికలు, టివి చానల్స్ లో వైరల్ అవుతున్న వార్త పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ వార్తపై సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించగా తమకు తెలియదని అంటున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్న సందర్భంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం మంత్రివర్గానికి గానీ అధికారులకు గానీ లేదని చెప్తున్నారన్నారు. ఇటువంటి గాలి వార్తలను ప్రచారంలో పెట్టి ఉద్యోగులను గందరగోళంలోకి నెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఆలోచనతో ఎవరైనా చేస్తున్నారేమో అనే సందేహం కలుగుతున్నదని, నిజంగానే అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే దానిని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందిన్నారు. సర్వీసును 33 సంవత్సరాలకు పరిమితం చేయటం సమంజసం కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై వివరణ ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.

## నేడు స్వర్గీయ ధుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి



మంథని, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) శనివారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 25వ వర్ధంతి సభ మరియు (పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం) మంథని శివకిరణ్ గార్డెన్ యందు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ మంథని టౌన్ అధ్యక్షుడు పోలు శివ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశికృష్ణ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాల్గొంటారని తెలిపారు.

## మానవహక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా నిరంజన్



ఇల్లంతకుంట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) జాతీయ మనోహక్కుల కమిటీ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సాధుల నిరంజన్ ను నియమించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు అన్నాడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వడ్డీక అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలిసిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల హుస్సేన్ ని వారి స్వగ్రామమైన గంభీరావుపేటలో మర్యాదపూర్వకంగా కలిసిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి.ఈ సందర్భంగ పలు అంశాలపై చర్చించి,వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వీరి వెంట ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్ ఉన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎంపీ పరామర్శ



కథలాపూర్, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని అంబారిపేట మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ కుటుంబాన్ని ఎంపీ బండి సంజయ్ పరామర్శించారు.ఇటీవల అనారోగ్యంతో సర్పంచ్ భార్య మరణించిన విషయం తెలుసుకున్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు. ఆయన వెంట బిజేపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు, ప్రతాప్ రామకృష్ణ, కోడిపెల్లి గోపాల్ రెడ్డి, రాచమడుగు వెంకటేశ్వర్ రావు, కాసోజు ప్రతాప్, మల్యాల మారుతి తదితరులు ఉన్నారు.